పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : మండలంలోని నడివాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పోతుగంటి ఉపేంద్రాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పార్టీ నాయకులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ చేతులమీదుగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును పోతుగంటి మానికకు అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని ..ఖాళీ కుర్చీకి వినతి

నెల్లికుదురు కార్యాలయంలో ఏఈ ఖాళీకుర్చీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నెల్లికుదురు, జనవరి 9 : రైతుల సమస్యలను పట్టించుకోకుండా, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న నెల్లికుదురు ట్రాన్స్‌కో ఏఈ తీరును నిరసిస్తూ గురువారం రత్తిరాంతండాకు చెందిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ ఏఈ ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు విద్యుత్ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయానికి వెళ్తే అధికారులు అందుబాటులో ఉండడంలేదని, ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. తక్షణమే ఆ అధికారిపై చర్యలు తీసుకుని రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆడపిల్లలకు అండగా.. ఆర్థిక సాయం..

రూ.10వేలు అందించిన శ్రీనివాస్

చిన్నారులకు బట్టలు, నగదు అందజేస్తున్న నెల్లూరి శ్రీనివాస్

కురవి, జనవరి 9 : కురవి మండలం బలపాల గ్రామంలో ఇటీవల క్యాన్సర్‌తో గోల్కొండ హేమలత, ఆమె భర్త మృతి చెందగా, వారి ఇద్దరు ఆడపిల్లలు సుమలత, నాగమణికి అదే గ్రామానికి చెందిన నెల్లూరి శ్రీనివాస్ అండగా నిలిచారు. గురువారం ఇద్దరు చిన్నారుల పేరుమీద రూ.10వేలు బలపాల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు పిల్లల చదువు కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సునీత, ఆంధ్రా బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ మొగిలిచర్ల నాగేశ్వరావు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

దంతాలపల్లి, జనవరి 9: మండలంలోని పెద్దముప్పారం జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ శ్రవణ్‌కుమార్ ప్రతి సంవత్సరం మాదిరిగానే పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ స్టడీ మెటీరియల్ అందజేసినట్లు హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, శ్రీనివాస్, మోహన్, అర్పిత పాల్గొన్నారు.

పోటీలతో ప్రతిభ వెలికితీత

నెల్లికుదురు, జనవరి 9 : విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రతిభాపాటవ పోటీలు ఎంతగానో దోహదపడుతాయని, కాకతీయ ఫ్రెండ్స్ అసోసియేషన్ (కేఎఫ్ఏ) సామాజిక సేవలు అభినందనీయం మండల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు. కేఎఫ్ఏ 18వ వార్షికోత్సవాన్ని పుర్కరించుకొని శివాని విద్యా సంస్థల డైరెక్టర్ సంతోశ్ సౌజన్యంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎఫ్ఏ ప్రతినిధులు ఉపేందర్, లింగమూర్తి, గంగాధర్, సంతోశ్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలో హెల్ప్ లెర్నింగ్ ప్రోగ్రామ్

గార్ల, జనవరి 9 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం హెల్ప్ లెర్నింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజకుమారి మాట్లాడుతూ... పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడి గురికాకుండా మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ లెర్నింగ్ కో ఆర్డినేటర్ కరుణాకర్, అధ్యాపకులు ప్రసాదరావు, సత్యనారాయణ, జోగ్యానాయక్, నాగేశ్వరరావు, రవీందర్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి

దంతాలపల్లి, జనవరి 9 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి కచ్చితంగా అమలు కాలేదన్నారు.

ప్రజాపాలనలో జనం తిప్పలు

- ఇనుగుర్తి మండలానికి ఇన్‌చార్జి తహసీల్దార్
- పూర్తిస్థాయి అధికారి లేక ప్రజలకు అందని సేవలు
- పది నెలలుగా ఇబ్బందులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

ఇనుగుర్తి తహసీల్దార్ కార్యాలయం

ఇనుగుర్తి, జనవరి 9 : మాది ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పౌర సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. పూర్తిగా పాలన గాడి తప్పింది. కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి పూర్తిస్థాయి తహసీల్దార్ లేక, పనులు సక్రమంగా జరగక జనం ఆగమవుతున్నారు. 10 నెలలుగా ఇన్‌చార్జి తహసీల్దార్‌తోనే నెట్టుకొస్తుండగా, పనులు జరగక ప్రజలు కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిబ్రవరి 10న ఇనుగుర్తి మండలానికి తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న తోట సూర్యనారాయణ బదిలీ అయ్యారు. అనంతరం విధుల్లో చేరిన తహసీల్దార్ శైలజ గత మార్చి 9న సెలవులపై వెళ్లి తిరిగిరాకుండానే బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఇనుగుర్తి మండలానికి పూర్తిస్థాయి తహసీల్దార్‌ను ప్రభుత్వం నియమించలేదు. కేసముద్రం తహసీల్దార్ దామోదర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పారు. దీంతో వివిధ పనుల నిమిత్తం నిత్యం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. కులం, నివాసం వంటి సర్టిఫికెట్ల జారీలో తీవ్రజాప్యం జరుగుతుండడంతో బాధితులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇనుగుర్తి మండలానికి నూతన తహసీల్దార్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారుల భద్రత నియమాలు పాటించాలి

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ బలరాంనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : రహదారుల భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బలరాంనాయక్, మోటార్ వెహికల్ అధికారి సాయిచరణ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇంజినీరింగ్ కాలేజీలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్ సేఫ్టీ, భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటిస్తూ, జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడుపొద్దన్నారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

డోర్నకల్, జనవరి 9 : బొడ్రాయితండాకు చెందిన రాజు సాధు సతీమణి అంగోత్ బీగిణి(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తేజావత్ గమ్మి రాజు, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

మహనీయుడు రామా శ్రీనివాస్

కురవి, జనవరి 9 : పద్మశాలీ ఐక్యత, అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని పద్మశాలీ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, మహబూబాబాద్ జిల్లా బాధ్యుడు వేముల వెంకన్న అన్నారు. పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామా శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నేరడ గ్రామంలో అమ్మ ఫంక్షన్‌హాల్‌లో గ్రామ అధ్యక్షుడు సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండెం రమేశ్, కురవి మండల అధ్యక్షుడు దేవరశెట్టి మల్సూర్, గౌరవ సలహాదారు యాదగిరి పాల్గొన్నారు.

ముల్కలపల్లి సబ్ సెంటర్ తనిఖీ

డోర్నకల్ : ముల్కలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్ రికార్డులు, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు తప్పనిసరిగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకన్న, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



సబ్ సెంటర్ తనిఖీ చేస్తున్న ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వరరావు

రిటైర్‌మెంట్ వయస్సు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : రిటైర్‌మెంట్ వయస్సు పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్కి రమేశ్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విరమణ పొందిన ఉద్యోగులకు బిల్లులు చెల్లించలేకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికా దన్నారు. ఎంతోమంది నిరుద్యోగ యువతకు నష్టం జరుగుతుందని, దీనివల్ల గందరగోళ పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. కేవలం గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జడ్పీ జీపీఎఫ్ పైనల్ పేమెంట్‌ను చెల్లించలేక అశాస్త్రీయ విధానాలు తీసుకొస్తుందన్నారు. కార్యక్రమం లో శ్రీశైలం, ఉపేందర్, రామలింగారెడ్డి, మోహన్, మంగీలాల్, ప్రకాశ్ , తదితరులు పాల్గొన్నారు.

25న సీపీఐ శత వార్షికోత్సవ సభ

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : సీపీఐ శత వార్షికోత్సవ సభ ఈ నెల 25న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి తెలిపారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట స్మృతి చిహ్నం, తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజయ్ సారథి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెంకన్న, సాంబలక్ష్మి, వీరన్న, శ్రావణ్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : పట్టణ శివారు కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. చాలా సంవత్సరాలుగా శివారు కాలనీల్లో ఉంటున్న వారికి రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు లేవని, వెంటనే కల్పించాలన్నారు. ఈ నెల 17న పట్టణంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా సమావేశం ఉందని, ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాగంటి రమేశ్, యాకయ్య, రేణుక, ఎండీ పాషా, ప్రవీణ్, సాగర్, వెంకన్న పాల్గొన్నారు.

మెపా టౌన్ అధ్యక్షుడిగా ప్రశాంత్

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ టౌన్ అధ్యక్షుడిగా చొప్పరి ప్రశాంత్ నియమితులయ్యారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్, సభ్యులు వెంకటరమణ, దుండి అశోక్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా గల ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్, యాకయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమెప్పుడు?

మహబూబాబాద్ రూరల్, జనవరి9 : ప్రజాపాలనలో నిరుపేదల సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయని లంబాడా హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాది ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. పట్టణంలోని విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులు చెత్త కుండీలకే పరిమితం చేశారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విలువైన భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

గార్ల, జనవరి 9 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు క్షేత్రస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు ఉచిత కరెంట్ నిరుపేదలకు అందడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సత్యవతి, ఈశ్వర్ లింగం, వెంకటేశ్వర్లు, సత్యం, కొండయ్య, కైబాబు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ :తెలంగాణ మోడల్ స్కూల్ 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయమని ప్రిన్సిపాల్ ఎండీ అక్తరుజ్జమన్ గురువారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10వ తరగతిలో మిగిలిన సీట్లు కోసం ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నెల్లికుదురు : గ్రామ పంచాయతీ కార్మికులతో అవగాహన లేని పనులు కూడా చేయిస్తున్నారని, ఈ క్రమంలో జరగరానిదేమైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. మల్టీపర్పస్ వర్కర్ల పేరుతో జీపీ కార్మికులతో ట్రాక్టర్లు డ్రైవింగ్ చేయించడం, కరెంట్ పనులు, వాటర్ పైపులైన్ తీయించడం వంటి పనులు చేయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాంకోటి, రాము, వెంకన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మరిపెడ : సైబర్ నేరాల నియంత్రణపై గురవారం మరిపెడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై సంతోష్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియాపై విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు అకౌంట్ నంబర్, ఓటీపీలు ఎవరికీ చెప్పొద్దన్నారు. ఎలాంటి సమస్యలున్నా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు.సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అనంతరావు, స్టాఫ్ సెక్రటరీ రామ్మోహన్, ఏఎస్ఐ హనుమంతు, హెడ్ కానిస్టేబుల్ వీర్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మరిపెడ, జనవరి 9 : మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ, జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ (బాలికలు)ను గురువారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్, కిచెన్, మరుగుదొడ్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన అందించాలని, రాత్రి సమయాల్లో కరెంట్ అంతరాయం రాకుండా చూసుకోవాలన్నారు.

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ఆకస్మిక తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

పోలీస్ సేవలపై అభిప్రాయ సేకరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ సేవలపై అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. పోస్టర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అందులో తెలిపిన విధంగా ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ- చలానా వంటి అంశాలపై అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : పట్టణంలోని కంకరబోర్డ్ కాలనీలో ఫాతిమా షేక్ జయంతిని మా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి అడుగు జాడల్లో నడిచిన మహనీయురాలు ఫాతిమా షేక్ అని అన్నారు. ఆధునిక భారతంలో తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతో మందికి సేవ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజా, అక్రమ్, యూసఫ్, జాకీర్, యాకూబ్, రమేశ్ పాల్గొన్నారు.

సంక్రాంతికి స్పెషల్ బస్సులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మానుకోట డిపో నుంచి ఐదు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ బస్సులను హైదరాబాద్‌కు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఐదు గంటల నుంచి సర్వీస్ బస్సులతోపాటు ఈ స్పెసల్ బస్సులను ఆపరేట్ చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గిట్టుబాటు ధర చట్టం తేవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. రైతాంగ డిమాండ్స్ డే సందర్భంగా గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. ఇప్పటికైనా రైతులకు న్యాయం చేసే విధానాలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, ప్రభాకర్, పైండ్ల యాకయ్య, సత్యం, రాములు, రంగయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయికి మానుకోట విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబ్‌నగర్ జడ్చర్లలో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌లో జిల్లాకు చెందిన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులం పెద్దవంగర మండలం విద్యార్థి అసల్ల దినేశ్ ప్రదర్శించిన బైక్ తెఫ్ట్ ప్రివెటింగ్ అలర్మ్ ప్రదర్శన జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. గైడ్‌గా కరుణాకర్ వ్యవహరించారని, బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పట్టణానికి చెందిన ఏకశిల హైస్కూల్ విద్యార్థి శ్రీకరణ్‌రెడ్డి జూనియర్ విభాగంలో, డాక్టర్ గురునాథరావు ఉపాధ్యాయ విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కో ఆర్డినేటర్ ఆజాద్ గైడ్ టీచర్లకు అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్ జనవరి 9 : సంక్రాంతి సెలవులకు వెళ్లే వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. ఊళ్లకు వెళ్తున్న వారు ఖరీదైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు. డోర్స్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వడం వంటివి తప్పని పాటించాలని ఎస్పీ తెలిపారు.

రైలు నుంచి పడి ఒకరి మృతి

కేసముద్రం:మండలంలోని కేసముద్రం - తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ల మధ్య గురువారం రైలు నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఆఫ్‌లైన్‌లో వెళ్తున్న గుర్తుతెలియని రైలు నుంచి 424/9-7 కిలోమీటరు రాయి వద్ద గుర్తుతెలియని వ్యక్తి పడి అక్కడికక్కడే మృతి చెందారు. సుమారు 35 సంవత్సరాల పైబడి, నలుపు రంగు ప్యాంట్, తెలుపు రంగు టీ షర్ట్ ధరించిఉన్నాడు. మృతుడి వద్ద విజయవాడకు ప్రయాణించే టికెట్ ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖానలో భద్రపరిచినట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

11 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

కేసముద్రం , జనవరి 9: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 11 నుంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. గురువారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, నాయకులు గుగులోత్ దస్రూనాయక్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

డోర్నకల్: ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఎంఈవో అంగోత్ లక్ష్మా, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాధరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదండ్ల సాయిబాబా, ప్రధాన కార్యదర్శి మాలోత్ పులరాజు, పెనుక స్వామి, కిషన్, అరుణ, సరస్వతి, సందీప్, సోమేశ్వర్ పాల్గొన్నారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించాలి

డోర్నకల్, జనవరి 9 : రిటైర్‌మెంట్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ అందించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. గురువారం డోర్నకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రిటైర్‌మెంట్ ఉద్యోగులపై ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మహిళా ఉపా